# తీన్మార్

నేటి వాస్తవాలు ...

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి: 04 | సంచిక: 252 | పేజీలు : 8 | బుధవారం 18 మార్చి 2026 | వెల : 6-00



తీన్మార్ మెల్కొల్పు
చట్టం & న్యాయం లపై.....
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తలపేట్టిన మెల్కొల్పు కార్యక్రమంలో
భాగస్వామ్యులు కావాలని అనుకునే వారు
రచనలు, కవితలు & వ్యాసాలు
-: ఈ క్రింది మెయిల్ కి పంపించగలరు :-
teenmaardesk@gmail.com


# తెలంగాణలో వానల ముప్పు

## రాగల మూడు రోజులు భారీ వర్షాలు.. వాతావరణ శాఖ హెచ్చరిక



**తెలంగాణ బ్యూరో, మార్చి 17 (తీన్మార్ న్యూస్):**

రాష్ట్రంలో రాగల మూడు రోజులు మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. కర్ణాటక, తమిళనాడు మీదుగా కొమరిన్ ప్రాంతం వరకు ఏర్పడిన ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో పలుచోట్ల వర్షాలు కురిశాయి. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. మెదక్ జిల్లా నర్సాపూర్ లో 3 సెం.మీ, రేగోడులో 3 సెం.మీ, నర్సాపూర్ అర్బన్ లో 2 సెం.మీ, కామారెడ్డి జిల్లా దోమకొండలో 2 సెం.మీ, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా దుండిగల్ లో 1 సెం.మీ, సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ లో 1 సెం.మీ, కామారెడ్డి జిల్లా భిక్నూర్ లో 1 సెం.మీ చొప్పున వర్షాపాతం నమోదైంది. మంగళవారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, కుమరం భీం అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణ పేట, జోగులాంబ గద్వాల్ జిల్లా లలో అక్కడక్కడ ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

# టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు షాక్

**కుటుంబ నియంత్రణ ప్రోత్సాహక ఇంక్రిమెంట్ రద్దు**

**ఆపరేషన్ ఐతే స్పెషల్ క్యాజువల్ లీవ్ కొనసాగింపు**



**తెలంగాణ బ్యూరో, మార్చి 17 (తీన్మార్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ఉద్యోగులకు అందుతున్న కుటుంబ నియంత్రణ ప్రోత్సాహక ఇంక్రిమెంట్‌ను యాజమాన్యం రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఈ పథకాన్ని నిలిపివేస్తున్నట్లు సంస్థ చీఫ్ పర్సనల్ మేనేజర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 17, 2026 నుండి ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయి. గతంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న ఉద్యోగులకు లేదా వారి భాగస్వాములకు పర్సనల్ పే' రూపంలో ఒక ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇచ్చేవారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏపీఎస్ఆర్టీసీలో ప్రారంభమైన ఈ పథకం రాష్ట్ర విభజన తర్వాత కూడా టీజీఎస్ఆర్టీసీలో కొనసాగుతూ వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం 2006లోనే తన ఉద్యోగులకు ఈ ఇంక్రిమెంట్‌ను రద్దు చేసింది. ఇప్పుడు ప్రభుత్వ విధానాన్ని అనుసరిస్తూ ఆర్టీసీ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రోత్సాహక ఇంక్రిమెంట్‌ను రద్దు చేసినప్పటికీ, కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకునే ఉద్యోగులకు ఇచ్చే స్పెషల్ క్యాజువల్ లీవ్ (ప్రత్యేక సాధారణ సెలవు) సౌకర్యం యథావిధిగా కొనసాగుతుందని యాజమాన్యం స్పష్టం చేసింది

# వాహనదారులకు ఊరట

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపు లేదు .. కేంద్ర ప్రభుత్వం స్పష్టత



**న్యూ ఢిల్లీ, మార్చి 17 (తీన్మార్ న్యూస్)**

పశ్చిమ ఆసియాలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచ చమురు మార్కెట్లు తీవ్ర అస్థిరతను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఈ పరిణామాలతో ఎప్పుడు ఎలాంటి పిడుగు తమపై పడుతుందో అనే ఆందోళన భారత్?లోని వాహనదారులను టెన్షన్ పెట్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ ధరలను పెంచే ప్రణాళిక లేదని పెట్రోలియం మంత్రిత్వ శాఖ మంగళవారం ప్రకటించింది. అంతర్-మంత్రిత్వ శాఖల సమావేశంలో పెట్రోలియం మరియు సహజ వాయువుల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ ధరలను పెంచే ప్రణాళికలు కేంద్ర ప్రభుత్వానికి లేదని క్లారిటీ

- మిగతా2లో



# మజ్లిస్ తీరుపై బండి సంజయ్ నిప్పులు

- స్పీకర్ ప్రేక్షక పాత్ర వహించడమేమిటని ప్రశ్న
- మిత్రపక్షంతోనే నోటీసులు ఇవ్వడం లేదని ఆరోపణ

**హైదరాబాద్, మార్చి 17 (తీన్మార్ న్యూస్):**

పవిత్రమైన అసెంబ్లీ వేదికగా మజ్లిస్ నేతలు వందేమాతరం గేయాన్ని అవమానిస్తే స్పీకర్? ప్రేక్షక పాత్ర వహించడమేమిటని కేంద్ర మంత్రి బండి సంజయ్?కుమార్?నిలదీశారు. రాజ్యాంగ పరిరక్షకులైన గవర్నర్, స్పీకర్, మండలి చైర్మన్ సాక్షిగా మజ్లిస్

- మిగతా2లో




# మహిళా జర్నలిస్టులకు సైబర్ హైజీన్ పాఠాలు

- సైబర్ సెక్యూరిటీ బ్యూరో వినూత్న కార్యక్రమం
- మహిళా మీడియా నిపుణుల రక్షణే లక్ష్యంగా వర్క్‌షాప్

**హైదరాబాద్, మార్చి 17 (తీన్మార్ న్యూస్):**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ) మహిళా జర్నలిస్టుల కోసం ఆన్‌లైన్‌బట్‌అనాఫ్ రైడ్ అనే థీమ్‌తో సైబర్ హైజీన్ వర్క్‌షాప్‌ను మంగళవారం నిర్వహించింది. డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా, ఆత్మవిశ్వాసంతో పయనించడానికి మీడియా నిపుణులకు అవగాహన, పరిజ్ఞానం అందించడమే ఈ వర్క్‌షాప్ ముఖ్య

- మిగతా2లో




# ఇండియా పోస్ట్ విప్లవాత్మక మార్పు

## 24 గంటల్లోనే డెలివరీ.. సరికొత్త స్పీడ్ పోస్ట్ సేవలు ప్రారంభం

**న్యూ ఢిల్లీ, మార్చి 17 (తీన్మార్ న్యూస్):**

ఇండియా పోస్ట్ వినియోగదారుల కోసం సరికొత్త, వేగవంతమైన సేవల్ని కేంద్రం అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ విప్లవాత్మకమైన మార్పుతో ఇకపై ఉత్తరాలు, పత్రాల కోసం రోజులతరబడి వెయిట్ చేయాల్సిన అవసరం కేంద్ర సమాచారశాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కలిసి న్యూఢిల్లీలోని గ్యారెంటీడ్ నెక్స్ట్ డే డెలివరీ సేవల్ని ప్రారంభించారు. ఇండియా పోస్ట్ తన నెట్ వర్క్ ను ఈ కొత్తసేవలతో మరింత బలోపేతం

- మిగతా2లో

## కాంగ్రెస్ మేనిఫెస్టోపై

# కేటీఆర్ సెటైర్లు



- సీఎం సంతకానికి విలువ లేదని ధ్వజం
- కాంగ్రెస్ హామీలు భస్మాసుర హస్తం
- అసెంబ్లీలో విరుచుకుపడ్డ కేటీఆర్

**హైదరాబాద్, మార్చి 17 (తీన్మార్ న్యూస్):**

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ దానకర్ణుడిలా సాధ్యం కాని హామీలు ఇచ్చిందని, అధికారం లోకి వచ్చాక ఆ హామీలను అమలు చేయకుండా కుంభకర్ణుడిలా నిద్రపోతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. అసెంబ్లీలో ప్రాసలు, పంచ్‌లతో ప్రభుత్వంపై ఆయన విరుచుకుపడ్డారు. మంగళవారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ఆయన సభలో మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర ఏళ్లు దాటుతున్నా హామీలు నెరవేరలేదని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన వెంటనే ఆరు

- మిగతా2లో



# తెలంగాణలో ఎన్డీసీ అధికారుల పర్యటన

## అభివృద్ధి పథంలో రాష్ట్రం

## సీఎస్ రామకృష్ణారావు వెల్లడి

# ఫలించిన వెలుగుమట్ల



"బాధితుల పోరాటం"

411 మందికి పట్టాల ప్రకటనపై కవిత హర్షం

